గ్రామీణ క్రీడాకారులు రాణించాలి

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



యువకులకు స్పోర్ట్స్‌కిట్స్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మరికల్: గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం స్పోర్ట్ కిట్స్‌ను అందజేస్తుందని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కన్మనూర్, జిన్నారం, ఎక్లాస్‌పూర్, చిత్తనూర్ గ్రామాల క్రీడాకారులకు శుక్రవారం ఆయన స్పోర్ట్స్ కిట్స్‌ను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందజేసిన అన్నిరకాల స్పోర్ట్స్ కిట్స్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలన్నారు. అలాగే మహిళలకు బతుకమ్మ చీరలను అందజేశారు. అలాగే మండలంలోని ఎలిగండ్లలో పాఠశాల అదనపుగది, మరికల్‌లో ఆస్పత్రి ఆవరణలో నిర్మించిన విశ్రాంతి భవనం, కల్యాణలక్ష్మి, స్పోర్ట్స్ కిట్స్‌లు, అప్పంపల్లిలో పల్లె దవాఖాన ప్రారంభించారు. అంతకుముందు అన్ని గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీవైస్ చైర్మన్ సురేఖ, ఎంపీపీ శ్రీకళ, సర్పంచ్‌లు భాస్కర్, దేవమ్మ, మహాదేవి, పద్మమ్మ, ఆరుంధతి, సాయిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, భాస్కర్‌నాయక్ రవి, రాజేష్, గోవర్ధన్, తిరుపతిరెడ్డి, నాయకులు రాజవర్ధన్‌రెడ్డి, రవి, తిరుపతయ్య, బసంత్, ప్రకాష్‌శెట్టి, మోహన్, గోపాల్, రాజేష్, రాములు పాల్గొన్నారు.

వాడివేడిగా మండల సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వనజ

మక్తల్: ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ వనజ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం వాడివేడిగా కొనసాగింది. గత సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు సైతం పరిష్కరించకపోవడంతో ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించడం లేదని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఆరోపించారు. మండలంలోని ఖానపూర్, కాచ్‌వార్, గొల్లపల్లి, భూత్పూర్, జౌలాపూర్ తదితర గ్రామాల్లో విద్యుత్ సమస్యలు అధికంగా ఉందని గ్రామాల సర్పంచ్‌లు కుర్వహన్మంతు, నర్సింహులు, ఎంపీటీసీ బాల్‌రాం రెడ్డి విద్యుత్ అధికారులపై ఆరోపించారు. విద్యుత్ అధికారులు సమస్యలను పరిష్కారానికి కృషిచేయాలన్నారు. అనంతరం ఎంపీపీ వనజ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి అధికారులు ప్రజాప్రతినిధుల సహకారంతో ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం పంచాయతీ రాజ్, ఐసీడీఎస్, పశుసంవర్ధక, విద్యాశాఖ, వివిధ శాఖలపై ఎజెండాను చదివి వినిపించారు. మావేశంలో తహసీల్దార్ సువర్ణరాజు, ఎంపీడీఓ సద్గుణ, వైస్ ఎంపీపీ రామేశ్వరి, ఎంఈఓ వెంకటయ్య, సర్పంచ్ దత్తు, తిమ్మప్ప, ఏపీఎం వనజ, కార్యదర్శి జగదీష్, ఎంపీటీసీలు ఇందిర, పారిజాత, సుజాత, సుమిత్ర, రాంలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



చేప పిల్లలను వదులుతున్న జెడ్పీవైస్‌చైర్‌పర్సన్

మరికల్: మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని జెడ్పీవైస్ చైర్‌పర్సన్ సురేఖ, ఎంపీపీ శ్రీకళ అన్నారు. శుక్రవారం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న చేపపిల్లలను మత్స్యశాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని పెద్ద చెరువులో 80వేల చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత్స్యకారులకు ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతుందని, వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేపల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవి, సర్పంచ్ గోవర్ధన్, శేఖర్, రాజేష్, హన్మిరెడ్డి, బాలకిష్ట, మతిన్‌లు తదితరులు పాల్గొన్నారు.

150వ రోజుకు చేరిన మండల సాధన దీక్షలు



ఒంటి కాలిపై నిల్చుని నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్ : కోటకొండ మండల సాధన దీక్షలు 150వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం జరిగిన రిలే నిరసన దీక్షలకు జేఏసీ నాయకులు హాజరై ఒంటికాలిపై నిలబడి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి చొరవ తీసుకుంటే తప్పకుండా నియోజకవర్గంలో మూడు కొత్త మండలాలు ఏర్పడుతాయన్నారు. పాలన సౌలభ్యం కోసం కొత్త జిల్లాలు, మండలాల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైన నాటి నుంచి కోటకొండను మండలంగా ప్రకటించాలని కోరినా బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. అన్ని అర్హతలు ఉన్న కోటకొండను మండలంగా వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరి, రాజు, కాశన్న, రాములు, ఆశన్న, నారాయణ, లక్ష్మయ్య, కుర్మయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక..



ఎమ్మెల్యే సమక్షంలో కలిసిన భూనీడ్ మైనార్టీ నాయకులు

మద్దూరు: కొత్తపల్లి మండలంలోని భూనీడ్ గ్రామానికి కాంగ్రెస్ మైనార్టీ నాయకులు చాంద్‌పాషా, బాబుమియా, మహిమూద్, ఖయ్యూం, ఖాసీంఅలీ, మహిమూద్‌ఖాజా తదితరులు హైదరాబాద్‌లో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, ఎమ్మెల్యే చేస్తున్న సేవలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో భూనీడ్ సర్పంచ్ వెంకటేష్ పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి



మక్తల్‌లో రాస్తారోకో చేస్తున్న ఆశా కార్యకర్తలు

మక్తల్: ప్రభుత్వం ఆశాకార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేశారు. ఈ మేరకు.. మండల కన్వీనర్ గోవింద్‌రాజ్ మాట్లాడుతూ..రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 5 లక్షలు కల్పించాలని ప్రమాదబీమా రూ.10 లక్షలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యాలుకల్పించాలన్నారు. ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం కర్ని డాక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఇందిర, అనిత, యశోద, శాంతమ్మ, గోవిందమ్మ, పార్వతమ్మ, అమీనా, అనురాధా, నర్సమ్మ, వెంకటమ్మ, రస్వాతి, లక్ష్మి, స్వప్న పాల్గొన్నారు.



కోస్గిలో..

కోస్గి: తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మండల పరిధిలోని ఆశ కార్యకర్తలు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఆశ కార్యకర్తలు చేపట్టిన సమ్మెలో భాగంగా స్థానిక శివాజీ చౌరస్తాలో పాలమూరు–తాండూర్ ప్రధాన రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు మద్దతు ప్రకటించిన సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య పథకాలను అమలు చేస్తూ గ్రామస్థాయిలో ప్రజల ఆరోగ్య రక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న ఆశాకార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్వాతి, సాయమ్మ, లక్ష్మీ, రాధా, సత్యమ్మ, జరినా పాల్గొన్నారు.

మాగనూర్: ఆశాకార్యకర్తలకు కనీసవేతనం రూ. 18వేలు వేతనం ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం 12వరోజూ మండలంలోని రాస్తారోకో చేశారు. ఈ మేరకు.. ఆంజనేయులు మాట్లాడుతూ.. పీఎఫ్, ఈఎస్ఐ చట్టబద్ధత సౌకర్యాలు కల్పించాలన్నారు. శాంతమ్మ, అనురాధ, గౌరమ్మ, అంజమ్మ, కృష్ణవేణి, సుగుణ, అంజమ్మ, సుభద్ర, భరత్‌కుమార్, నరేష్, అనిత, సత్యమ్మ పాల్గొన్నారు.

దామరగిద్ద: ఆశాకార్యకర్తల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని సమ్మెలో భాగంగా శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు నిర్వహించి మాట్లాడారు. వారు మాట్లాడుతూ.. ఆశావర్కర్లకు పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అనంతరం డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ మమతకు అందజేశారు. విజయలక్ష్మి, గోదావరి, మల్లిక, కవిత, సుశీల, రాధిక, మహదేవమ్మ, ఇందిర, అరుణ, అనసూయ, నారాయణమ్మ పాల్గొన్నారు.

ఊట్కూరు: ప్రభుత్వం ఆశాకార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఆకాశవాణి, బాలమణి, సంతోషమ్మ, పాల్గొన్నారు.

నర్వ: ప్రభుత్వం పారితోషికం పేరుతో దోపిడి చేస్తున్నారని సీఐటీయు జిల్లా నాయకులు కెఎం. మహేందర్ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టి మాట్లాడారు.. పద్మ, అనురాధ, సుత, తిరుపతమ్మ, ఆశాబీ, మణెమ్మ, వరలక్ష్మీ, సుజాత, బీమమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు పాతవాహనాల వేలం

కోస్గి: ఎలాంటి గుర్తింపు లేకుండా పట్టుబడి స్టేషన్‌లోనే పాతవాహనాలను శనివారం వేలం పాట ద్వారా విక్రయిస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తిగా శిథిలమైన ఈ వాహనాలను పాత ఇనుము సామగ్రిగా విక్రయించాలని ఎస్పీఆదేశాల మేరకు టెండర్ నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి ఉన్న సామగ్రి కొనుగోలు చేసే వ్యాపారులుగాని, ఇతరులైన వేలం పాటలో పాల్గొనాలని సూచించారు. వివరాలకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

పోలీస్ కానిస్టేబుళ్లుగా ఎంపికైన వారికి సన్మానం



కోస్గి: పోలీస్ కానిస్టేబుల్స్‌గా ఎంపికైన యువకులను శుక్రవారం స్థానిక అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఓపెన్ కెటగిరిలో ఎంపికైన ధనుజ్, చంద్ర ప్రకాష్‌లను సన్మానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకుడు పీరంపల్లి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షుడు బస్వరాజ్, నాయకులు వెంకటేష్, వెంకటయ్య, రాజు, నరేష్, పూర్ణచందర్,గోపాల్, వెంకటయ్యపాల్గొన్నారు.

డీటీఎఫ్ మహాసభలను విజయవంతం చేద్దాం



నారాయణపేట రూరల్: డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఏర్పాటై 25 వసంతాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ నెల 15 నుంచి 17వరకు మహబూబ్‌నగర్ వేదికగా రాష్ట్ర మహాసభలను ఏర్పాటుచేసినట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర తెలిపారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం వాల్‌పోస్టర్ విడుదలచేసి మాట్లాడారు. ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూనే విద్యారంగ అభివృద్ధిలో తమవంతు పాత్ర పోషిస్తుందన్నారు. పాలమూర్‌లోని అన్నపూర్ణ గార్డెన్‌లో జరిగే మహాసభలో విద్యారంగ మౌళిక సమస్యలపై చర్చిస్తామన్నారు. హైమావతి, పరందాములు, చంద్రశేఖర్, సృజన, స్పందన, రమేష్ పాల్గొన్నారు.

రెగ్యులర్ డాక్టర్‌ను నియమించాలని వినతి

నారాయణపేట రూరల్ : కోటకొండ పీహెచ్‌సీలో రెగ్యులర్ డాక్టర్‌ను నియమించాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి సౌజన్య మాట్లాడుతూ.. పీహెచ్‌సీలో రెగ్యులర్ వైద్యులు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా సబ్‌సెంటర్‌కు నూతన భవనం నిర్మించాలన్నారు. కార్యక్రమంలో సరళ, అనిత, లక్ష్మి, అనంతమ్మ, వెంకటమ్మ, కిష్టమ్మ, సలీం తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నా వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



మహాధర్నాపోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

మరికల్: చిత్తనూర్ ఇథనాల్ కంపెనీని రద్దుచేయాలని శుక్రవారం మండలంలోని వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. కంపెనీ వల్ల జరిగే నష్టంపై వందరోజుల నుంచి రిలే నిరహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వం దిగిరావడం లేదన్నారు. ఈ నెల 8న కంపెనీ ఎదుట చేపట్టనున్నట్లు తెలిపారు. ధర్నాకు బాధిత గ్రా మాల ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని కన్వీనర్ సుదర్శన్ కోరారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, మహాదేవ్, రామచంద్రయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

కంపెనీ రద్దుకు తీర్మానం..

ఇటీవల ఇథనాల్ కంపెనీ నుంచి వస్తున్న విషవాయువు పదార్థాలు మన్నెవాగుల్లోకి వదలడంతో చిత్తనూర్‌లో మూగజీవాలతోపాటు చేపపిల్లలు మృతువాత పడుతున్నాయి. అంతేకాకుండా కాకుండా ఆ నీటిని తాకిన పిల్లల శరీరంపై దద్దుర్లు రావడంతో శుక్రవారం సర్పంచ్ గ్రామసభ నిర్వహించి కంపెనీరద్దుకు తీర్మానం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దేవేందర్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ



అప్పిరెడ్డిపల్లిలో చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి



అమిన్‌పూర్‌లో



కోస్గిలో..

నారాయణపేట రూరల్: మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వం సరఫరా చేసిన బతుకమ్మ చీరలను శుక్రవారం మహిళలకు పంపిణీ చేశారు. అప్పిరెడ్డిపల్లిలో ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, జాజాపూర్, అంత్వార్ గ్రామాల్లో ఎంపీడీఓ వెంకటయ్య అందజేశారు. ఈ సందర్భంగా పండుగ విశిష్టత, ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై మాట్లాడారు.. ఆయా కార్యక్రమాల్లో ఎంపీటీసీ సభ్యులు ప్రభావతి, జయలక్ష్మి, సుగంధమ్మ, శేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: ప్రభుత్వం ఆడపడుచులకోసం పండుగ కానుకగా ఉచితంగా బతుకమ్మ చీరలు అందజేస్తుందని జెడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్యాసం రామకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ మ్యాకల శిరీష అన్నారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్‌పర్సన్, గుండుమాల్ మండల కేంద్రంలో జెడ్పీటీసీ, ఇతర గ్రామాల్లో జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ వేర్వేరుగా పాల్గొని ఆయా వార్డుల కౌన్సిలర్లు, గ్రామాల ప్రజాప్రతినిధులు సమక్షంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శిధర్, ఎంపీడీఓ కాళప్ప, ఏపీఎం గోపాల్, పాల్గొన్నారు.

కృష్ణా: మండంలలోని గుడెబల్లూర్‌లో శుక్రవారం సర్పంచ్ మహాదేవమ్మ, పంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప ఆధ్వర్యంలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. గజ్జి ఆంజనేయులు, తిమ్మురాజ్, సంతోష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని మల్లెపల్లిలో శుక్రవారం సర్పంచ్ మాణిక్యమ్మ బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అదేవిధంగా అమీన్‌పూర్‌లో సర్పంచ్ యశోదమ్మ మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపీటీసీ అనితశేఖర్‌రెడ్డి, అమర్‌నాథ్, రవీందర్‌రెడ్డి, కతలప్ప, అనిల్, నాగలక్ష్మి పాల్గొన్నారు.

మాగనూర్: మండలంలోని మందిపల్లి, కొల్పూర్, నేరడుగోమ్‌లో ప్రభుత్వం సరఫరా చేసిన బతుకమ్మ చీరలను జెడ్పీటీసీ వెంకటయ్య మహిళలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శైలజ, సత్యయ్య, కురుమన్న, మారుతి పాల్గొన్నారు.

నర్వ: మండలంలోని కొత్తపల్లి, పెద్దకడ్మూర్, యాంకి గ్రామాల్లో ఎంపీపీ జయరాములుశెట్టి మహిళలకు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. దసరా, నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ పండగలను మహిళలు ఎంతో సంతోషంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో విండో వైస్ చైర్మన్ లక్ష్మన్న, బీఆర్ఎస్ నాయకులు కిరణ్‌ప్రకాష్‌రెడ్డి, రాజారెడ్డి, మల్లేష్, అశోక్, రాములు పాల్గొన్నారు.

దళితబంధుపై లబ్ధిదారులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఉద్యానశాఖ అధికారి

మరికల్: ఉద్యానవనసాగు పంటలకు దళితబంధును ఉపయోగించుకోవాలని ఉద్యానశాఖ ఏడీఏ అనిరుద్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదిక ఆవరణలో శుక్రవారం దళితబంధుపై లబ్దిదారులకు అవగాహన నిర్వహించారు. ప్రభుత్వం అర్హులకు అందజేసిన దళితబంధును ట్రాక్టర్లు, కార్లు, టెంట్‌హౌస్, పాడిగెదేలకు కాకుండా ఉద్యాన శాఖ పంటలకు, పిచికారి డ్రోన్లకు ఇలా వైవిధ్యం వ్యాపారం చేస్తే లాభాలను ఆర్జించేందుకు అవకాశం ఉందన్నారు. జెడ్పీవైస్ చైర్మన్ సురేఖ, ఎంపీపీ శ్రీకళ, రవి, గోపాల్, మహదేవ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న భీమయ్యగౌడ్

దామరగిద్ద: బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు అన్నివర్గాల సంక్షేమం కోసం సాధ్యమని బీఆర్ఎస్ నాయకులు ఎంపీపీ నర్సప్ప, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు భీమయ్యగౌడ్, తిప్పన్న, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శరణప్ప అన్నారు. శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లో పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ సభకు తరలిన ముదిరాజ్‌లు



కోస్గి మహాసభకు ర్యాలీగా వెళ్తున్న ముదిరాజ్‌లు



మరికల్‌లో..

కోస్గి: కోడంగల్ పట్టణంలో శుక్రవారం నిర్వహించిన ముదిరాజ్ ఆత్మగౌరవ మహాసభకు మండలం నుంచి పెద్ద ఎత్తున ముదిరాజులు బైక్ ర్యాలీతో తరలి వెళ్లారు. స్థానిక రామాలయం చౌరస్తానుంచి శివాజీ చౌరస్తా వరకు బైక్ ర్యాలీతో వెళ్లారు. ఈ మేరకు.. పలువురు సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజ్‌లను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయన్నారు. నియోజకవర్గంలో పెద్దఎత్తున మహాసభను నిర్వహించి ముదిరాజ్‌ల సత్తా చూపేందుకు మహాసభను ఏర్పాటు చేశామన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్, తుడుం శ్రీనివాస్, బంటు రమేష్, వేణు, వెంకట్‌ప్రసాద్, రంగప్ప, అనంతయ్య, విజయ్‌కుమార్, శ్రీకాంత్, చిన్నికృష్ణ, రాము, వెంకట్‌రాములు, శ్రీశైలం, రమేష్ పాల్గొన్నారు.

మరికల్: జిల్లా కేంద్రంలో నిర్వహించిన ముదిరాజ్ ఆత్మగౌరవ మహాసభకు మండలం నుంచి శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలం నుంచి దాదాపు 300 బైక్‌లతో ర్యాలీ నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ వారితో కలిసి జై ముదిరాజ్ అంటు నినాదాలు చేస్తూ తరలివెళ్లారు.

కృష్ణా: జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ముదిరాజ్‌ల బహిరంగ సభకు శుక్రవారం మండలంలోని ముడుమాల్‌కు చెందిన నాయకులు భీమ శంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. అంతకుముందు గ్రామంలో ద్విచక్రవాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజ్‌లకు అన్ని పార్టీలు ప్రాధాన్యతనిచ్చి గౌరవించాలని డిమాండ్ చేశారు. నింగప్ప, నర్సింహులు, తాయప్ప పాల్గొన్నారు.

దామరగిద్ద: జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ముదిరాజ్‌ల బహిరంగ సభకు శుక్రవారం మండలం నుంచి ముదిరాజులు బైక్ ర్యాలీతో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు హన్మంతు, జిల్లా నాయకుడు ఈదప్ప మాట్లాడారు.. ముదిరాజ్‌లు సామాజిక రాజకీయ ఎదుగుదలకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. కార్యక్రమంలో శివకుమార్, చంద్రకాంత్, బస్వరాజ్, తిప్పన్న, వెంకటప్ప, సత్యనారాయణ, బాలప్ప, హన్మంతు, సుభాష్, తిరుపతి పాల్గొన్నారు.

క్లుప్తంగా

పీవైఎల్ మహాసభలను జయప్రదం చేయాలి



కృష్ణా: మండల కేంద్రంలో ఈ నెల8న నిర్వహిస్తున్న పీవైఎల్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ తెలియజేశారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యధికంగా యువకులు ఉన్న దేశం భారతదేశమని, ఈ దేశంలోని పాలకుల నిర్లక్ష్యం మూలంగా యువకులకు సరైన అవకాశాలు కల్పించడం లేదని వారు విమర్శించారు. రాజకీయ పార్టీలు యువకులను మభ్యపెడుతూ మత్తుపదార్థాలకు బానిసలుగా మారుస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు మల్లేష్, వెంకటేష్, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..



మద్దూరు: మండలంలోని పెదిరిపాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పాపిరెడ్డి, కనకప్ప, బాలప్ప, నర్సప్ప, వీరితోపాటు మరి కొంతమంది కాంగ్రెస్ కొడంగల్ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి సమక్షంలో శుక్రవారం కొడంగల్‌లో కాంగ్రెస్‌లో చేరారు. నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి గెలుపుకోసం కృషిచేస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి



మద్దూరు: అపరిచిత వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ మన్నన్ సూచించారు. శుక్రవారం భీంపూర్‌లో పోలీసులు కళాబృందం ఆధ్వర్యంలో మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు, షీటీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930టోల్ ఫ్రీనంబర్, దొంగతనాల నిర్మూలనకు 100కు డయల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాబృందం సభ్యులు సురేందర్, శేఖర్, లింగన్న, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి



మక్తల్: పట్టణంలో ఆధార్ కేంద్రం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనేఏర్పాటు చేయాలని బీజేవైఎం ఆధ్వర్యంలో శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్ పుష్పలతకు వినతిపత్రం అందజేశారు. ఆధార్‌కార్డ్ అప్‌డేట్ చేసేందుకు ఆధార్‌కేంద్రం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు మంజునాథ్, కావాలి నర్సింహ, రాజుగౌడ్, బ్యాటరీ రాజు, రమేస్ తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి



ఆత్మకూర్: ఇటీవల వెలువడిన కానిస్టేబుల్ ఫలితాల్లో ఎంపికైన ఆత్మకూర్‌కు చెందిన మహేశ్వర్‌రెడ్డి, దిలీప్, శరత్‌ను బీజేపీ నాయకులు శుక్రవారం శాలువాలతో సన్మానించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పని చేయాలని, పేదలకు అండగా ఉండాలని మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అశ్విన్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో తమ్మలివెంకటేష్, రాజు, ఎల్లన్న, గాడిశేషు, రఘుయాదవ్, బాలకృష్ణ, వెంకట్రాములు, రాము, యశ్వంత్, సూరి, చందు, బాలరాజు తదితరులు ఉన్నారు.

కంటి వైద్య శిబిరం

ఆత్మకూర్: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, కందూర్ రాంరెడ్డి కంటి ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. కంటి వైద్య నిపుణుల ఆధ్వర్యంలో 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. 29 మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించి ఎనుగొండలోని కందూర్ రాంరెడ్డి కంటి ఆస్పత్రికి తరలించారు. ఉచిత రవాణా, భోజన వసతి కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కంటి వైద్యుడు దేవేంద్రప్ప, రెడ్‌క్రాస్ జిల్లా నాయకుడు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.